# ఆడమనసు!



రచన : శ్రీ బెలగాం కేశవరావు

తనకు కొసరి కొసరి వడ్డిస్తూన్న భార్యవైపు చూచి ఫక్కుమని నవ్వారు మరో మూడు మాసాల్లో రిటైర్డుకాబుతున్న ఆఫీస్ హెడ్‌గుమస్తా శంకరంగారు.

భర్త నవ్వుకు ఉలిక్కిపడింది సత్యవతి.

''నవ్వుకక్కూడ ఒక అర్థమంటూ వుండాలి'' బయటికి అనే ధైర్యంలేక మనసులో అనుకొంది సత్యవతి. తరువాత అలా అనుకొన్నందుకు బాధపడింది. ఎందుకంటె తన భర్తది వెన్నమనసు. అతను అకస్మాత్తుగా అలా నవ్వారంటే ఏదో కారణముండాలి అనుకొంది.

''ఏమండీ! మజ్జిగ కొద్దిగ కలపమంటారా? తలొంచుకొంటూ భర్తను ప్రశ్నించింది సత్యవతి.

''వద్దులే సత్యా!'' భార్యవైపు మురిపంగా చూస్తూ చేతితో సంజ్ఞచేశారు శంకరంగారు.

ఐదు నిముషాల్లో భోజనం ముగించేసుకొని పీటమీద నుండి లేచారు.

''సత్యా! పక్క సిద్ధంచేయ్. ఈ లోపు వీధి చివర నున్న కిళ్ళీబడ్డీ దగ్గరకు వెళ్ళి రెండు కిళ్ళీలు కట్టించుకు వస్తాను. అన్నట్టు నీవుకూడా భోజనం వేగంగా ముగించుకొని అలికిడి తీర్చుకో'' భార్యకు ఆజ్ఞను జారీచేస్తూ షర్ట్ వేసుకొని వీధిలోనికి బయల్దేరాలు శంకరంగారు.

భర్త ప్రవర్తన అంతా గమనిస్తూన్న సత్యవతికి ఎందుకో అతనిమీద అనుమానం వేసింది.

భర్త ఆజ్ఞ ప్రకారం వేగంగా భోజనం ముగించేసుకొని పక్క సిద్ధం చేసింది సత్యవతి.

వెళ్ళిన పది నిముషాల్లోకల్లా శంకరంగారు రెండు కిళ్ళీలను కట్టించుకు తెచ్చారు.

''సత్యా! భోజనం ముగించేశావ్ కదూ?'' అద్దంలో ముడతలుపడ్డ తన ముఖాన్ని ముచ్చటగా చూచుకొంటూ అన్నారు శంకరంగారు.

భర్త పిలుపువిని సిగ్గుతో అక్కడికి వచ్చింది సత్యవతి.

''ఏమండీ! మిమ్మల్నొకటడగాలను కొంటున్నాను'' సిగ్గుతో కుంచికుపోతూ అంది సత్యవతి.

సిగ్గుతో కుంచికుపోతూన్న భార్యవైపు చూస్తూ 'అడుగు సత్యా!' అన్నారు మురిపంగా శంకరంగారు.

''ఏమండి! ఈ రోజు మీ ప్రవర్తన పాతికేళ్ళ గతాన్ని త్రవ్వుతోంది.''

''సత్యా! ఎందుకో అన్పిస్తూంది! నీలో నాలో ఇంకా వార్ధక్యపు ఛాయలు తొంగి చూడలేదనీ'' సత్యవతిని దగ్గరగా తీసుకొంటూ ఆమె నుదుటిని చుంబించారు శంకరం గారు.

ఆ క్షణంలో తన భర్తచేసే చర్యకు సిగ్గుపడి అతని కౌగిలినుండి విదలించుకొంది సత్యవతి.

''ఏమండి మీకీరోజు ఏమైంది? ఎందుకిలా అతిగా ప్రవర్తిస్తున్నారు? మీ ప్రవర్తన చూస్తుంటే నాకు భయమేస్తుంది'' సత్యవతి కళ్ళల్లో కన్నీళ్ళు తిరిగాయి.

''ఏడుస్తున్నావా సత్యా!'' సత్యవతి కన్నీటి చారలను తుడుస్తూ అన్నారు శంకరంగారు.


నవ్వలేక ఏడుస్తున్నానండి. చెప్పండి! ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు? మనకు వివాహమై పాతికేళ్ళు దాటినా పిల్లలు కలుగలేదని ఎందుకండి ఇంత తపన. బ్రతికున్నంత కాలం యవ్వనవంతులమై వుండిపోతామని ఎవరు చెప్పారండి? తలలు నెరసిపోతున్నాయి. రోజురోజుకి జవసత్వాలు నశించి శరీరం క్రుంగిపోతూంది. బ్రతకడమే దుస్సాధ్యమైపోతూంది'' వెక్కి వెక్కి ఏడ్చింది సత్యవతి.

సత్యవతి ఏడుపు శంకరంగారి మనస్సులో అల్లకల్లోలాన్ని సృష్టించింది.

''సత్యా ఏడవకు! నా వల్ల తప్పుంటే క్షమించు'' భార్య ముఖాన్ని సూటిగా చూడలేకపోయారు శంకరంగారు.

* * *

''సార్! మీ కళ్ళు ఈ రోజు భలే విచిత్రంగా కన్పిస్తు




SREE SRINIVASA FOUNDRY
Amman Kulam Street, COIMBATORE-641 037.

న్నాయ్! రాత్రి నిద్రపోలేదా?''

పైపిస్తు సువర్చల ప్రశ్నకు సమాధానంగా మౌనం వహిస్తూ పెండింగ్‌లో వున్న ఫైళ్ళన్నీ ఒక్కొక్కటి తీయడం ప్రారంభించారు శంకరంగారు.

''చెప్పండి సార్! మిమ్ములను చూస్తుంటే జీవితంలో ఏవో కోల్పోయుంటారనిపించింది'' శంకరంగారి వైపు సూటిగా చూస్తూ అంది సువర్చల.

సువర్చల విసిగింపు మాటలకు ఆమెవైపు అసహనంగా చూస్తూ ''నా గురించి మీకు అంతగా తెలియదు. మీరు ఈ ఆఫీసుకు క్రొత్తగా వచ్చారు. నేను ఈ ఆఫీసుకే జీవితానికి చాలా పాతవాడను. నన్ను విసిగించక మీ పనిమీద చేరుకోండి'' అన్నారు శంకరంగారు.

''ఏమిటో మిమ్ములను చూస్తుంటే ఎన్నో తెలుసుకోవాలనిపిస్తుంది. కానీ మీరు దేనికీ సమాధాన మివ్వరు ప్చ్!'' అంటూ తన సీట్లోకి వెళ్ళి కూర్చొంది సువర్చల.

* * *

''సువర్చలా!'' ఆఫీసు అవుట్‌గేటు దాటి వెళుతున్న సువర్చలను పిల్చారు శంకరంగారు.

శంకరంగారి పిలుపు విని సువర్చల ఆగింది.

''పిల్చారండి శంకరంగారూ'' శంకరంగారి దగ్గరకు వెళ్తూ ప్రశ్నించింది సువర్చల.

''నేనే పిల్చాను'' ముఖానికి పట్టే చెమటను హేండ్ కర్చీఫ్‌తో తుడుచుకొంటూ అన్నారు శంకరంగారు.

''ఎందుకు పిల్చారు?'' సువర్చల శంకరంగారిని ప్రశ్నించింది.

''నిన్నటి రోజున పెండింగ్ ఫైల్స్ మీదున్న కోపాన్నంతా మీమీద చూబెట్టాను. నన్ను క్షమించండి'' ఫాంటు జేబులో కర్చీఫ్‌ను పెట్టుకొంటూ అన్నారు శంకరంగారు.

''నన్ను మీరు అని సంబోధించకండి. నేను మీకంటే చాలా చిన్న దానిని. నీవు అని సంబోధించండి. అదే సరే! ఫైల్స్‌మీద కోపం ఎందుకు చూబెట్టాలనుకొన్నారు'' సువర్చల శంకరంగారిని నవ్వుతూ ప్రశ్నించింది.

''సువర్చలా! అసలే తలనొప్పితో బాధపడుతుంటే ఎక్కడలేని పెండింగ్ ఫైళ్ళన్నీ నా ముఖాన్న పడేసాడు మేనేజరు బాస్. ముసలి వెధవననే కనికరం కూడ లేక పోయింది'' తన బాస్ మీదున్న కసినంతా మాటల్లో చూబెట్టారు శంకరంగారు.

''మన బాస్‌ది అదోరకం మన స్తత్వంలాంటిది లేండి'' సువర్చల నవ్వుతూ సమాధానమిచ్చింది.

''వాడుకూడ నా దశకొచ్చాక అనుభవిస్తాడు పూర్ ఫెలో'' శంకరంగారి ఆవేశపు మాటలకు సువర్చలకు నవ్వాగలేకపోయింది.

చూడండి శంకరంగారూ! మన బాస్‌మీద మనకు కోపం చల్లారాలంటే కేంటిన్‌కు పోయి వేడి వేడి చాయ్ కొడ్తుంలేండి'' అతని చేతిని పట్టుకొంటూ కేంటిన్ వైపు త్రోవతీసింది సువర్చల.

సువర్చల శంకరంగారికి కుర్చీని చూబెట్టింది. ఇద్దరూ ఎదురెదురుగా కూర్చొన్నారు. సర్వరు రెండు చాయ్‌లను టీపాయ్‌మీద తెచ్చిపెట్టి వెళ్ళిపోయాడు. ఇద్దరూ టీని సిప్ చేయడం మొదలుపెట్టారు.

రెండు నిముషాలపాటు వారిద్దరిమధ్య మౌనమే రాజ్యమేలింది.

''శంకరంగారూ! మిమ్ములను చూస్తుంటే ఏదో తెలియని అనుబంధం నాలో కలుగుతూంది'' ఖాళీ చేసిన టీ గ్లాసును టీపాయ్ మీదుంచుతూ అంది సువర్చల.

''నీవు భలే జోక్ వేస్తున్నావ్ సువర్చలా. నాలో ఏం చూసుకొని నీవు నాపై అభిమానాన్ని పెంచుకొంటున్నావు''

బపితావారి...
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • చూస్త్రీ
• రావ్‌టూ, • సెలెక్ట్‌ఒన్
• దట్ సెలెక్షన్
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు,
—: తయారించువారు :—
Phone : 22909
BAPITA KNITTERS
Lakishmi Nagar, Tirupur - 638 602

"శంకరంగారి గొంతు బొంగురు పోవడం గ్రహించింది సువర్చల.

"శంకరంగారూ! అభిమానాలు ఆప్యాయతలు పుట్టుకతోనే వస్తాయనుకోవడం పొరపాటు, అసలు విషయాని కొస్తే అవి కొనితెచ్చుకొంటూనే వస్తాయి'' శంకరంగారిని ఓదార్చుతూ అంది సువర్చల.

"నేను తెలియక అడుగుతున్నాను. మీకు పిల్లల్లేరా? శంకరం గారిని అమాయకంగా ప్రశ్నించింది సువరల్చ.

"లేరు" జీవితంలో సర్వం కోల్పోయిన వ్యక్తిలా ఉంది శంకరంగారి సమాధానం.

"అయితే మరి రెండో పెళ్ళి చేసుకోలేకపోయారా?'' సువర్చల ప్రశ్నకు సమాధానమీయకుండా మౌనంగా ఉండి పోయారు శంకరంగారు.

"మీ భార్య ఒప్పుకోలేదా?''

శంకరంగారి నోటినుండి ఎటువంటి సమాధానం వస్తుందో ఎదురు చూడసాగింది.

ఆమెతో రెండోపెళ్ళి విషయమై ఎప్పుడూ సంప్రదించ లేదు. అయినా భార్య బ్రతికుండగా మరో స్త్రీని భార్యగా తెచ్చుకోవడం చట్టవిరుద్ధం. అందుకే రెండోపెళ్ళి చేసుకోలేకపోయాను.

ఇద్దరూ కుర్చీలమీదనుండి లేచారు.

టీ డబ్బులు చెల్లించడానికి జేబులో చేతులు పెట్టారు శంకరంగారు. అవి తీయక మునుపే సువర్చల చెల్లించేసింది.

చూడండి శంకరంగారూ! మీ పెర్సనల్ విషయాలనెన్నో అడిగి మిమ్మలను బాధ పెట్టాను. నన్ను మరో విధంగా అపార్థం చేసుకోకండి."

శంకరంగారిని అనుసరిస్తూ నడవడం మొదలు పెట్టింది సువర్చల.

"ఇందు అపార్థానికి దారితీసిన విషయాలేమీ లేవు. నీవు అభిమానంతో అడిగావు కనుకనే చెప్పవలసి వచ్చింది.''

శంకరంగారి కంటినుండి అప్రయత్నంగా రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

"శంకరంగారూ! ఏడుస్తున్నారా?" అలా ప్రశ్నించిందే గానీ సువర్చలక్కూడా అతనిని చూస్తుంటే కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"శంకరంగారూ! మీ అభిమాన ఆప్యాయతలకు ఏదో ఒక అనుబంధం కలవక తప్పదు. రేపు ఆఫీసులో కలుద్దాం లేండి'' శంకరంగారికి రెండు చేతులు జోడించి నమస్కారం చేసి వెళ్ళిపోయింది సువర్చల.

సువర్చల నమస్కారానికి ప్రతినమస్కారం చేస్తూ ఇంటిముఖం పట్టారు శంకరంగారు.

శంకరంగారి అడుగులు భారంగా పడుతున్నాయి. ఆయన


కావలెను

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్‌షీట్లు, సిల్కు జంకాళాలు, నూలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్ హాలు జంకాళాలు ప్రసిద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి, ఏజంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

..............................: తయారుచేయువారు: ..............................

**J. P. M. Textiles**

Post Box No. 60 : : BHAVANI - 638 301:

మనస్సంతా సువర్చల మీదే ప్రయాణం చేయడం మొదలు పెట్టింది.

* * *

''సత్యా! మా ఆఫీసులో పన్చేస్తున్న సువర్చల తెలుసు కదూ?'' వాలు కుర్చీమీద నడుం వాల్చుతూ భార్యను.

భర్త ప్రశ్నకు సమాధానంగా ''రెండు మూడు సార్లు ఆమెను చూశాను'' కాళ్ళను ఒత్తుతూ అంది సత్యవతి.

''రేపు నాపుట్టినరోజు. ఆమెను పిలవాల నుంది. ఏమిటో ఆమెను చూస్తుంటే ఏదో తెలియని అనుబంధం ఆప్యాయత'' ఆగిపోతూ భార్యవైపు చూశారు శంకరం గారు.

అప్పటికే సత్యవతి కళ్ళల్లో కన్నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి. అది గమనించారు శంకరంగారు.

''సత్యా! ఎడుస్తున్నావా?'' భార్య వెచ్చని కన్నీళ్ళను తన చల్లని చేతితో తుడిచారు శంకరంగారు.

''అగ్ని సాక్షిగ తాళి కట్టిన భార్య దగ్గర భర్త మరో ఆడదాని గురించి వర్ణించి చెప్పబోతుంటే ఏ భార్య సహిస్తుందండి'' బొంగురు పోయిన గొంతుతో అంది సత్యవతి తన భర్తతో.

''సత్యా! నేను నీమాటను కాదనలేను. కానీ సువర్చలను మన ఇంటికి పిల్చే ఈ ఒక్క అవకాశం ఇవ్వు. జీవితంలో నేను నిన్ను మరేమి కోరను.''

తనను ప్రతిమలాడే ధోరణిలో అంటున్న తన భర్త మాటలకు సత్యవతికి సిగ్గనిపించింది.

''ఏమండి. మీ మాటలకు ఏనాడు బదులు చెప్పలేదు. ఆమెను మీరు తప్పక పిలవండి. కానీ ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి. ఆమె ఇక్కడకు వచ్చాక ఆమెతో చనువుగా నా ఎదురుగా తిరగకండి. అదేచాలు'' తల క్రింద దిండు పెట్టి నిద్ర పోయింది సత్యవతి.

ప్రశాంతంగా నిద్ర పోతున్న భార్య వైపు చూస్తూ ఆడమనసు అంటే ఇంతేగావాల అనుకొన్నారు శంకరం గారు.


''సువర్చలా!'' అర్జెంటు ఫైల్సను ప్రైపు చేసుకొ పోతున్న సువర్చలను తన సీటునుండి మెల్లగా పిల్చారు శంకరంగారు.

(6)



" SELEKT "

MOTORS AND PUMPS

IS : 325 Motors,
IS : 7538 Motors,
IS : 6595 Pumps,
IS : 9079 Mono blocks



For :- EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE



Manufactured by :

Chitra Industries

COIMBATORE-641 005.

Grams : "Selektpump"

—: సేల్స్ బ్రాంచ్ :—

చిత్రా యిండస్ట్రీస్

5-1-446, రాణిగంజ్,

సికిందరాబాద్-3 (ఏ.పి.) ఫోన్: 77828

డిస్ట్రిబ్యూటర్స్ :

లక్ష్మి ఏజెన్సీస్

రాణిగంజ్ : : సికిందరాబాద్-3.

శంకరంగారి పిలుపు విని ఫైల్సు అక్కడ పెట్టేసి అతని దగ్గరకు వచ్చేసింది.

''సువర్చలా! ఈ రోజునా పుట్టినరోజు. సాయంత్రం ఆఫీసు అవర్స్ కాగానే నేరుగా మా ఇంటికి వచ్చే యాలి. నేను అన్ని ఏర్పాట్లు చేయ డానికి మరో గంటలో ఇంటికి వెళ్ళి పోతున్నాను. నీవు తప్పక రావాలి. నీ కోసం వేయి కనులతో ఎదురుచూస్తూ ఉంటాను.''

"శంకరంగారి మాటలకు, మీరు సాయంత్రానికి చిన్న బాబై పోతున్నారన్నమాట" సువర్చల నవ్వుతూ అంది. ఆమె నవ్వు తోపాటు శంకరంగారు కూడ శృతి కలిపారు.

''సత్యా! ఎవరొచ్చారో చూడు?''

ఇంట్లో అడుగుబెట్టాన్న సువర్చలను చూబెట్టారు సత్యవతికి శంకరంగారు.

ఎందుకో సువర్చల వైపు సూటిగా చూడ లేక పోయింది సత్యవతి.

సువర్చల నేరుగా శంకరంగారి దగ్గరకు వెళ్ళి అతని బుగ్గమీద ''హేపీ బర్త్‌డే టూ యూ'' ముద్దు పెట్టింది.

ఈ హఠాత్తు పరిణామానికి శంకరంగారు ఆశ్చర్యం నుండి తేరుకోకమునుపే సత్యవతి చేయి సువర్చల చెంప ఛెళ్ళుమన్పించింది.

సత్యవతి వేసే చెంపదెబ్బ సువర్చలకు ఏమీ అన్పించ లేదు. సంతోషంగా తను తెచ్చే ప్రెజంటేషన్ బాక్స్‌ను శంకరంగారి చేతికి అందించిందో లేదో సత్యవతి ఆ బాక్స్‌ను బయటికి గిరవాటేసింది.

శంకరంగారికి సత్యవతి చేసే పని కంపరం పుట్టు కొచ్చింది.


''సత్యా! ఇంటికి వచ్చిన అతిధిని ఎలా గౌరవించాలో నీకు తెలియనట్లుంది" ఆవేశంతో ఊగిపోతూ అన్నారు శంకరంగారు.

"నాకు ఎవర్ని ఏ విధంగా గౌరవించాలో బాగా తెలుసు నండి. ఇరవైనాలుగు గంటల క్రితం ఆమెతో చనువుగా తిరగనని మాటిచ్చిన మీరు ఈ ఇరవై సెకన్లలో ఎంత అనుబంధాన్ని పెంచుకొని బుగ్గమీద ముద్దు పెట్టించుకొన్నా రండి" లేని శక్తిని కూడదీసుకొంటూ గట్టిగా అంది సత్యవతి.

సత్యవతి ఇంతలా బరితెగిస్తుందని కలలో కూడ ఊహించలేదు శంకరంగారు.

సువర్చలకు అంతా అయోమయంగా వుంది. తను వేసుకొన్నంత ప్లాన్ ఫేల్యూర్ అయిపోతూందేమోనని గాబరా పడింది.

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుగుచున్నది
గోపాల్ పళ్ళపొడి



మీ సంతృప్తికి...
మేము తయారిస్తున్న ప్రత్యేకమైన రకాలు!!
TRADEMARK Geneva TIRUPUR 638602
Regd. No. A. 29259/80
* మ్యూసిక్ ఫైన్ * జెనీవా ఫైన్
* పాయల్ ఫైన్. * కూల్‌టెక్స్ ఫైన్
* షోలె ఫైన్ * పైలెట్ ఫైన్
—: తయారించువారు :—
Phone : 22891
GENEVA KNITTERS, Stans Road 1st Street, TIRUPUR-638 602.

"సువర్చలా! నీవు సత్యవతి మాటలు పట్టించుకోకు" సువర్చల వైపు అనురాగంతో చూస్తూ అన్నారు శంకరం గారు.

"శంకరంగారూ! నా మూలంగా మీరు కలతలు పడడం నేను చూడలేను. వెళ్ళొస్తాను మనల్ని ఎప్పటికైన ఏ అను బంధమైన కలుపుతుంది."

ఒక్క క్షణమైన నిలబడకుండా వెళ్ళిపోతూన్న సువర్చల వైపు చూస్తూ సత్యా! నీ అక్కసు దగ్గిందా? పాపం సువర్చల ఎంత బాధపడి వుంటుందో! నేటితో ఒక ఆత్మీయురాలిని కోల్పోయాను" పొర్లుకొస్తూన్న దుఃఖాన్ని దిగమింగుకొంటూ అన్నారు శంకరంగారు,

సత్యా! నీవెంతగా మారిపోతావని కలలోకూడా అనుకో లేదు. ఆడమనసు ఎంత సున్నితమో అంత కఠినత్వము కూడా అని ఇప్పుడు తెలిసింది. నీవింత కర్కశురాలువని ముందే తెలుసుంటే నా సువర్చలతో అనుబంధాన్ని పెంచు కొనే వాణ్ణికాదు."

సత్యవతి గిరవాటేసిన ప్రెజంటేషన్ బాక్స్‌ను తీశారు శంకరంగారు. ఆతృతగా ఆ బాక్స్‌ను విప్పారు. దానిలో ఒక చిన్న కవరు తప్ప మరేమీ లేదు. ఆతృతగా చదివారు దానిని.

సత్యా! చూశావా ఆ సున్నిత హృదయం ఇచ్చే ఈ చిన్న కానుక. దానిని కసిదీదా చదువుకో అంటూ భార్య చేతిలో ఆ వుత్తరాన్ని బలవంతంగా పెట్టారు శంకరం గారు.

సత్యా! సువర్చల ఎవరో కాదు. నా రక్తం పంచుకు పుట్టకపోయినా నా అనుబంధాన్ని ఆప్యాయతల్ని పంచుకు పుట్టిన కూతురు. సువర్చలా నీవు అనాధవు కావమ్మా! నీకు ఈ పిచ్చి తండ్రి తోడుగ వుంటాడమ్మా! చిన్న పిల్లాడిలా ఏడుస్తూ సువర్చలను వెంటపడుతున్న సత్యవతికి అప్రయత్నంగా రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

